# వాస్తవం

శనివారం 19.09.2026

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా




**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** ఎనిమిది రోజుల పాటు వాడీవేడిగా సాగిన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. మొత్తం 51 గంటల 52 నిమిషాల పాటు కొనసాగిన సభలో ప్రశ్నలు, చర్చలు, సభ్యుల ప్రసంగాలు, ప్రభుత్వ ప్రకటనలు, బిల్లుల ఆమోదంతో కీలక అంశాలు చర్చకు వచ్చాయి. మూడు ప్రభుత్వ తీర్మానాలకు సభ ఆమోదం తెలిపింది. అలాగే సభ ముందుకు వచ్చిన నాలుగు బిల్లులకూ ఆమోదం లభించింది. సెప్టెంబర్ 7న ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజే అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వ హామీల అమలును నిరసిస్తూ బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల దుస్తులు, నినాదాలు ఉన్న నల్ల టీషర్టులతో అసెంబ్లీకి చేరుకున్నారు. వారిని పోలీసులు అసెంబ్లీ ప్రాంగణంలోకి వెళ్లకుండా అడ్డుకోవడంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. సమావేశాల్లో నాలుగు స్వల్పకాలిక చర్చలు కూడా జరిగాయి.

### తెలంగాణలో మరో ఉప ఎన్నిక

# ఎమ్మెల్యే దానంపై అనర్హత వేటు

## పార్టీ ఫిరాయింపుల కేసులో హైకోర్టు తీర్పు



హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మిగిలిన వారికి ఇదే గతి : కేటీఆర్ ట్వీట్

10లో..

తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. పార్టీ ఫిరాయింపుల కేసులో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేసింది. 2024 ఏప్రిల్ 23 నుంచి అనర్హుడిగా ప్రకటించింది. 2024లో దానం కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేశారు. కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేయడాన్ని పరిగణలోకి తీసుకుని, హైకోర్టు స్పీకర్ తీర్పును కొట్టివేసింది. కాగా, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేసేం దుకు స్పీకర్ నిరాకరిం చడాన్ని సవాలు చేస్తూ బీఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వే రుగా హైకో ర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదు

### ఖైరతాబాద్ ఉపఎన్నికలో పోటీకి సిద్ధం

### దానం నాగేందర్

**హైదరాబాద్, సెప్టెంబర్18:** తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించడాన్ని స్వాగతిస్తున్నానని దానం నాగేందర్ స్పష్టం చేశారు. తనపై అనర్హత వేటు వేయడంపై శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన స్పందించారు. ఈ తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదని అన్నారు. ఖైరతాబాద్ ఉపఎన్నికలో పోటీకి తాను సిద్ధమని కుండ బద్దలు కొట్టారు. ఎన్నికలు తనకు కొత్త కాదని తెలిపారు. ఉప ఎన్నిక ఎప్పుడొచ్చినా తాను రెడీ అని పేర్కొన్నారు. ఇక్కడి వరకు యుద్ధం చేసే వచ్చానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో పోరాడతా.. మళ్లీ తాను గెలుస్తానని దానం నాగేందర్ విశ్వాసం వ్యక్తం చేశారు.గత అసెంబ్లీలో ఎన్నికల్లో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా దానం నాగేందర్ విజయం సాధించారు. అనంతరం కాంగ్రెస్ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో ఆ పార్టీలో చేరారు. దాంతో దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వేర్వేరుగా తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌ను శుక్రవారం విచారించిన కోర్టు.. దానంపై అనర్హత వేటు వేసింది. దానంపై వేటు వేయడాన్ని బీఆర్ఎస్, బీజేపీ నేతలు స్వాగతిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మళ్లీ సత్తా చాటుతామని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఉపఎన్నిక తప్పదా?

### దానంపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆరు నెలల్లో పోరు

### ఈ తరహా అనర్హత వేటు తెలుగు రాష్ట్రాల్లోనే తొలిసారి

### తర్వాతి వంతు మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేలదేనా?



10లో..

రాష్ట్రంలో మరో అసెంబ్లీ నియోజకవర్గానికి ఉపఎన్నిక ఖాయమైంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను హైకోర్టు అనర్హుడిగా ప్రకటించ డంతో ఆ స్థానం ఖాళీ అయింది. ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్టు హైకోర్టు కేంద్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర శాసనసభ కార్యదర్శికి కూడా సమాచారం ఇచ్చిన నేపథ్యంలో ఉపఎన్నిక అని వార్యమైంది. ఉభయ రాష్ట్రాల చరిత్రలో ఈ విధంగా అనర్హత వేటు పడ్డ తొలి ఎమ్మెల్యేగా దానం నాగేందర్ నిలిచారు.

## తెలంగాణకు 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలి

### కేంద్ర మంత్రి చౌహాన్‌ను కోరిన సీఎం రేవంత్



5లో..

తెలంగాణకు 9.56 లక్షల ఇళ్లను కేటాయించాలని కేంద్ర గృహనిర్మాణ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆయన్ను మంత్రులు పొం గులేటి శ్రీని వాస్ రెడ్డి, తుమ్మల, సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులతో పాటు కలిసి భేటీ అయ్యారు.

## చీపురుపల్లి నుంచే పోటీ చేస్తా : బొత్స



**గరివిడి, సెప్టెంబరు 18 :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను చీపురుపల్లి నియోజక వర్గం నుంచే పోటీ చేస్తానని శాసన మండలి ప్రతిపక్షనేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. విజయనగరం జిల్లా గరివి డిలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆ యన వైసీపీ కార్య కర్తలతో సమావేశమ య్యారు. 'కొంతమంది నేను రాజ్యసభకు వెళ్లిపో తానని, మరొకరు ఇక్కడ పోటీ చేస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అలాంటిదేమీ లేదు. చీపురుపల్లి నుంచే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తా' అని ప్రకటించారు. తాను మం త్రి పదవిలో ఉన్నప్పుడు తన ద్వారా ఆర్థి కంగా లబ్ధి పొందిన వారు పార్టీని వీడారని పరోక్షంగా టీడీపీలో చేరిన.. తన మేనల్లుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావును విమర్శిం చారు. భవిష్యత్తులో వైసీ పీ అధికారంలోకి వస్తుందని, తనకు మంత్రి పదవి రావడం ఖాయ మని అన్నారు. కార్యక్ర మంలో బొత్స సత్యనా రాయణ కుమార్తె అనూష మాట్లాడారు.

## మైనర్ల పాస్‌పోర్టు 18 ఏళ్లు నిండేవరకూ చెల్లుబాటు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** పదిహేనేళ్లలోపు పిల్లలకు జారీ చేసే పాస్‌పోర్టు ఇప్పుడు 18 సంవ త్సరాలు నిండే వరకూ చెల్లుబాటు అవుతుంది. ఈమేరకు విదేశాంగ శాఖ చేసిన సవరణలు గెజిట్‌గా ప్రచురితమయ్యాయి. సెప్టెంబరు 15న అది ప్రచురితమైన నాటి నుంచి కొత్త ని బంధనలు అమలులోకి వచ్చాయని జాయింట్ సెక్రటరీ, చీఫ్ పాస్‌పోర్టు అధికారి బీఎస్ ముబారక్ తెలిపారు. పదేహేనేళ్ల బాలబాలికలకు జారీ చేసే 36 పేజీల సాధారణ పాస్ పో ర్టు... అది జారీ చేసిన తేదీ నుంచి ఐదు సంవత్సరాలు లేదా ఆ బాలు డు/బాలికకు 18 సం వత్సరాలు నిండే వరకూ (వీటిలో ఏది ముందయితే అంత వరకూ) మాత్రమే చెల్లుబాటు అవుతుంది. గతంలో ఇదే పాస్‌పోర్టు జారీ చేసిన తేదీ నుంచి ఐదు సంవత్సరాలు లేదా 15 ఏళ్లు నిండేవరకూ(వీటిలో ఏది ముందయితే అంతవరకూ) మా త్రమే చెల్లుబాటు అయ్యేది. కాగా, వివిధ కేటగిరీల్లో పాస్‌పోర్టు జారీ ఫీజులను జూలై 1 నుంచే మార్చిన విషయం తెలిసిందే. 36పేజీల పాస్‌పోర్టు ఫీజు రూ.2500, 60 పేజీల పాస్‌పోర్టు ఫీజు రూ.3500 చెల్లించాల్సి ఉంటుంది. 36 పేజీల పాస్‌పోర్టు కోసం తత్కాల్‌లో దరఖాస్తు చేస్తే రూ. 5000, అదే 60 పేజీలదైతే రూ.6000కు చెల్లించాలని గెజిట్‌లో పేర్కొన్నారు

# ప్రజలకు మరింత చేరువగా వైద్య సేవలు

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఎల్లారెడ్డిపేట, కిషన్‌దాస్‌పేటలో**

**పల్లె దవాఖానాలు ప్రారంభం**



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 18:**

పల్లె దవాఖానాల ద్వారా గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువగా అందుబాటులోకి వస్తాయని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు కిషన్‌దాస్‌పేట (కిష్టంపల్లి)లో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆయా పల్లె దవాఖానాలను ప్రారంభించారు. అనంతరం అధికారులతో కలిసి దవాఖానాల్లోని వివిధ గదులు, మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె దవాఖానాల నిర్మాణంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వైద్యులు, వైద్య సిబ్బంది ప్రతిరోజూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు అవసరమైన వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. గర్భిణులు, చిన్నారులకు క్రమం తప్పకుండా టీకాలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆరోగ్యంపై సలహాలు, సూచనలు అందిస్తారని వివరించారు. ప్రజలు పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎలగందుల నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎస్.కె. సబేరా బేగం, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరస కృష్ణహరి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, జిల్లా వైద్యాధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్, ఈఈ పీఆర్ సుదర్శన్‌రెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ రజని, ఎంపీడీఓ సత్తయ్య పాల్గొన్నారు.

# పెండింగ్ ఫైళ్లపై కలెక్టర్ సీరియస్

**తహసిల్దార్ ఆఫీస్‌లో ఆకస్మిక తనిఖీ**



**వాస్తవం : హనుమకొండ**

రెవెన్యూకు సంబంధించిన దరఖాస్తులను పెండింగులో ఉండకుండా నిర్ణీత గడువులోగా పరిష్కార చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా నడికూడ మండల తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. దరఖాస్తుల పరిశీలన, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి తహసిల్దార్ రాణి, ఇతర అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యాలయంలోని రికార్డు రూము నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నడికూడలో నిర్మాణంలో ఉన్న పాల శీతలీకరణ కేంద్రం భవనం పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం పనులను పరిశీలించి, నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ధర్మారం - నడికూడ మధ్య కొత్తగా నిర్మించిన బ్రిడ్జిని కలెక్టర్ పరిశీలించి, బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఇతర శాఖల అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# 27న అమ్మ యాది పెండెం ఫౌండేషన్ 14వ వార్షికోత్సవం



**వాస్తవం : మోత్కూర్**

గుండాల మండలం బ్రాహ్మణ పెల్లి గ్రామానికి చెందిన అమ్మ యాది పెండెం పౌండేషన్ 14వ వార్షికోత్సవాన్ని ఈనెల 27న ఆదివారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకులు , కవి విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయుడు పెండెం. సత్యనారాయణ, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, కవి డాక్టర్ పోరెడ్డి రంగయ్య తెలిపారు. శుక్రవారం మోత్కూరులో ఆ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికలను ప్రజా భారతి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 ఏళ్లుగా గుండాల ప్రాంత ంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు, కవులు, కళాకారులకు అవార్డు లిస్తూ ,పేద విద్యార్థుల ఉన్నత చదువులకు తోపాటు అందిస్తూ, స్థానికంగా ప్రతిభ కనబరిచే వారిని ప్రోత్సహిస్తూ, అమ్మ యాది ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను, మన పండుగలను కాపాడుకునేందుకు, భావితరాలకు వాటిని అందించేందుకు వాటిని ప్రోత్సహిస్తూ, పోటీలు నిర్వహిస్తూ , బహుమతులు అందజేస్తున్నారని వివరించారు. ఈ 14వ వార్షికోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి .లక్ష్మీనరసింహారెడ్డికి జీవన సాఫల్య పురస్కారం, పాలకుర్తి సోమేశ్వర, లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు డివిఆర్ శర్మకు, సిరిపురం గ్రామానికి చెందిన కవయిత్రి గజం ఉమా సత్యకు, ఆలేరుకు చెందిన జూనియర్ తెలుగు లెక్చరర్ పోరెడ్డి రాజేశ్వరికి, కట్టంగూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పెండెం శ్రీనివాసులుకు ఉత్తమ పురస్కారాలు, ఉత్తమ రైతుగా బ్రాహ్మణ పెల్లి మాజీ సర్పంచ్ ముత్యం చిన యాదయ్యకు, ఉత్తమ శ్రామిక మహిళగా స్థానిక గవ్వల చంద్రమ్మ కు అమ్మయాది పురస్కారాలు అందజేస్తున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమానికి జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ సినీగేయ రచయిత డా.సుద్దాల అశోక్ తేజ సభ అధ్యక్షుడిగా, మరో సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ ముఖ్యఅతిథిగా, ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, వివేరా హోటల్స్ అధినేత సది వెంకటరెడ్డి హాజరవుతున్నట్లు వివరించారు. కవులు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజా భారతి అధ్యక్ష , కార్యదర్శులు బి .హనుమంతు బి. వెంకటేశ్వర్లు , కోశాధికారి జి .వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో 61వ వార్షికోత్సవ వేడుకలు



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో 61వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్స వాల్లో భాగంగా మార్కండేయ దేవాలయంలో విఘ్నేశ్వరునికి ప్రత్యేక కుంకుమ పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పం చ్ ఎలగందుల నర్సింలు, ఉప సర్పంచ్ బంధారపు బాల్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వనం రమేష్, దుంపటి గౌరీ శంకర్, రాపెల్లి దేవాంతం, గోశిక దేవదాస్, సుంకి సత్యనారాయణ, మేగి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతాంగానికి 16 గంలు కరెంట్ అందించాలి

**మాద్గులపల్లి సబ్ స్టేషన్ ఎదుట రైతుల ధర్నా**



**వాస్తవం : మాడుగులపల్లి:**

రైతాంగానికి కనీసం 16 గం.ల విద్యుత్ అందించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మాద్గుల పల్లి మండల కేంద్రములోని సబ్ స్టేషన్ ఎదుట రైతుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి కరెంటు 24 గంటలు కాకుండా కనీసం 16 గంటలు కూడా ఇవ్వకుండా ఎనిమిది గంటలు మరియు ఏడు గంటల 30 నిమిషాలు మాత్రమే ఇవ్వడం సరికాదన్నారు. దీనివల్ల రైతులు అనేక ఇబ్బందులు గురి అవుతారన్నారు. ఇప్పటికే ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడుతుంటే మరోవైపు కరెంట్ కోతలు విధించడం అన్యాయ మన్నారు. కావున రైతాంగానికి కనీసం 16 గం.ల కరెంట్ ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో రైతుల ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పుల్లెంల శ్రీకర్, దేవి రెడ్డి మల్లారెడ్డి, ఎలిజాల రమేష్, నారాయణ రెడ్డి, పండుగ నాగయ్య, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవార్డులు అందుకోవడం అభినందనీయం



**వాస్తవం : మోత్కూర్**

మోత్కూరు ప్రజాభారతి సాహిత్య, సాంస్కృతిక ,సామాజిక సేవా సంస్థ ప్రతినిధులు ఈ .రాంప్రసాద్, దర్శనాల వెంకన్న, కూరెళ్ల యాకస్వామి ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా స్థాయిలో అవార్డులు అందుకోవడం, ప్రజాభారతి మరో ప్రతినిధి ప్రణయ్ రాజ్ వంగరి వికీపీడియాలో పదేళ్లపాటు రోజుకో వ్యాసం రాసి ప్రపంచ రికార్డును సాధించడం అభినందనీయమని జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, కవి డాక్టర్ పోరెడ్డి రంగయ్య అన్నారు. శుక్రవారం స్థానిక విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘ భవనంలో అవార్డు గ్రహీతలకు అభినందన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మోత్కూరు ప్రాంతం కవులు కళాకారులకు సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలకు పేరెన్నిక గలదని పేర్కొన్నారు ఈ ప్రాంతంలోని ఉపాధ్యాయులు సైతం ఉత్తమ బోధన చేస్తూ అవార్డులు అందుకోవడం అభినందనీయమని అన్నారు కార్యక్రమంలో అమ్మ యాది పెండెం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పెండెం సత్యనారాయణ, ప్రజాభారతి అధ్యక్ష, కార్యదర్శులు బోళ్ళ హనుమంతు, బయ్యని వెంకటేశ్వర్లు, పూర్వ అధ్యక్ష కార్య దర్శులు దేవినేని. అరవిందరాయుడు, గుమ్మిడేల్లి.వెంకన్న ,టి. ఉప్పలయ్య , ఎం. జయశ్రీ ,టి .మనోహరా చారి, జి వెంకటేశ్వర్లు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, ముఖ్య సలహాదారు ఎస్ ఎన్ చారి , కవయిత్రి మోత్కూరు సుజాత తదితరులు పాల్గొన్నారు ఈ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు.

# చెన్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం

**వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ బాన్సిలాల్**



**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ:** చెన్నూర్ సాయిరాం ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 22వ తేదీ మంగళవారం నిర్వహించ నున్న ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరా నికి సంబంధించిన వాల్ పోస్ట ర్‌ను చెన్నూర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ బాన్సిలాల్ చేతుల మీ దుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్‌పర్సన్ లయన్ జాడి తిరుపతి, లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ అధ్యక్షుడు లయన్ నిమ్మల సాగర్, కోశాధికారి లయన్ సౌడం శ్రీనివాస్, లయన్ బుద్ధారపు ప్రకాష్ బాబు, లయన్ బండం మహేష్, లయన్ సౌడం సంతోష్, లయన్ పప్పిరెడ్డి దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ బాన్సిలాల్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. ప్రజలకు అవసరమైన సమయంలో సేవలు అందిస్తూ లయన్స్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయ మన్నారు. ల యన్స్ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు పోలీస్ శాఖ తరపున పూర్తి మద్దతు, సహ కారం అందిస్తామని తెలిపారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం అందిం చాలనే లక్ష్యంతో ఈ ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహి స్తున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.

# మెగా జాబ్ మేళను సద్వినియోగం చేసుకోవాలి

**మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి**



**వాస్తవం : మాడుగులపల్లి :**

కోదాడలో సెప్టెంబర్ 19న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను మిర్యాలగూడ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత, పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలని గడ్డం వేణు గోపాల్ రెడ్డి కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగే మేళాకు 300కు పైగా కంపెనీలు హాజరుకానున్నా రని తెలిపారు. 18 నుంచి 35 ఏళ్ల యువత కోదాడలోని సెయింట్ జోసెఫ్ సీసీఆర్ విద్యాలయానికి చేరుకోవాలని గడ్డం వేణు గోపాల్ రెడ్డి సూచించారు.

జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**వాస్తవం : మోత్కూర్**





కల్లుగీత పారిశ్రామిక సహకార ఎన్నికలు ఇటీవల జరగగా శుక్రవారం గీత కార్మిక సంఘం కార్యాలయంలో నూతన పాలకవర్గాన్ని ఎన్నికల అధికారి, జిల్లా కో-ఆపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ విజయకృష్ణ స్వయంగా ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులుగా మోత్కూరు పట్టణానికి చెందిన మొరిగాల .సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బైరు. బిక్షం గౌడ్, ఉపాధ్యక్షులుగా కొండాపురం కి చెందిన బీసు. రవి గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ నూతన పాలకవర్గం ఐదేళ్ల వరకు కొనసాగుతుందని, సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం నూతన అధ్యక్షుడు సురేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుక వస్తే పరిష్కరిస్తారన్నారు. తన ఎన్నికకు సహకరించిన పాలకవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బంధారపు. యాదగిరి, బీసు సత్తయ్య, బోడిగే. శ్రీహరి, సూదగాని. కిష్టయ్య ,బుషి గంపల. పుష్ప, మొరిగాల. నర్సమ్మ ,గౌడ కుల పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# పేదింటి ప్రతిభకు నిమ్మాని అండ

### ఎంబీబీఎస్ సీటు సాధించిన

## అకిరాకు రూ.10 వేల ఆర్థిక సాయం

**వాస్తవం : వర్ధన్నపేట**



పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే మానవీయ దృక్పథంతో సీనియర్ అడ్వకేట్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావు ముందుకొచ్చారు. కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించిన వర్ధన్నపేట పట్టణానికి చెందిన కొండేటి అకిరా విద్యాభ్యాసానికి తనవంతు సహాయంగా రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచన మేరకు అకిరా తల్లిదండ్రులకు ఈ మొత్తాన్ని అందజేశారు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే పట్టుదలతో చదివిన అకిరా ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయమని నిమ్మాని శేఖర్‌రావు పేర్కొన్నారు. వైద్య విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న విద్యార్థినికి ఆర్థిక పరిస్థితులు ఆటంకంగా మారకూడదనే ఉద్దేశంతో తక్షణ సాయంగా రూ. 10 వేలు అందించినట్లు తెలిపారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన అకిరా పట్టుదలతో చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం స్ఫూర్తిదాయకమని శేఖర్‌రావు అన్నారు. ప్రతిభ ఉన్న విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకూడదన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకుని చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని అకిరాకు సూచించారు. ఎంబీబీఎస్ విద్యను విజయవంతంగా పూర్తి చేసి భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదగాలని అకిరాను ఆకాంక్షించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తులో ఎం తోమంది పేదలకు వైద్య సేవలు అందించే స్థాయికి చేరు కోవాలని కోరారు. అకిరాకు తన ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న పాటి ఆర్థిక సహాయం కూడా ఉన్నత విద్యను కొనసాగించాలనుకునే పేద విద్యార్థులకు ఎంతో తోడ్పాటుగా నిలుస్తుందని పేర్కొన్నారు. అకిరా తన లక్ష్యాన్ని సాధించి తప్పకుండా డాక్టర్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు నిమ్మాని శేఖర్‌రావు తెలిపారు.

# సెప్టెంబర్ 22న భూపాలపల్లిలో ఉపాధి మేళా

### జిల్లా ఉపాధి కల్పనాధికారి మానుపాటి మల్లయ్య

**భూపాలపల్లి : వాస్తవం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 22న (సెప్టెంబర్ 22, 2026) ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీ మానుపాటి మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాను కలెక్టరేట్ కాంప్లెక్స్ ఎఫ్–3 బ్లాక్‌లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఉదయం 11:00 గంటల నుండి నిర్వహించనున్నారు. ప్రముఖ అపోలో ఫార్మసీ సంస్థలో మొత్తం 55 ఖాళీల భర్తీకి ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయి. ఇందులో ఫార్మసిస్ట్, ఫార్మసీ సహాయకులు, అప్రెంటిస్‌షిప్ విభాగాల్లో నియామకాలు చేపట్టనున్నారు. అప్రెంటిస్‌షిప్ పోస్టులకు కేవలం పురుషులు మాత్రమే అర్హులుగా పేర్కొన్నారు. 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగిన నిరుద్యోగులు, డి–ఫార్మసీ, బి–ఫార్మసీ, ఎం–ఫార్మసీ, లేదా పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ అర్హత ఉన్నవారు ఈ మేళాకు హాజరుకావచ్చు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 12,500 నుండి రూ. 25,000 వరకు వేతనం అందుతుంది. భూపాలపల్లిలో 5, హైదరాబాద్‌లో 50 ఖాళీలు అందుబాటులో ఉన్నాయి. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ విద్యా అర్హతల ధ్రువ పత్రాల నకళ్లతో ఉదయం 11:00 గంటలకు కలెక్టరేట్ ఎఫ్–3 బ్లాక్‌లోని కార్యాలయానికి నేరుగా హాజరుకావాలని, ఇతర వివరాల కోసం 9502468800 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# కరెంటు రికార్డు పరిశీలన



**వాస్తవం : మాడుగులపల్లి :** మండల పరిధిలోని సీత్యా తండా సబ్ స్టేషన్ లో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడా కరెంటు ఇవ్వడం లేదని రికార్డును పరిశీలించారు. రికార్డులను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు రికార్డుల్లో రైతులకు ఆరు గంటల 30 నిమిషాలు మాత్రమే రికార్డుల్లో ఉన్నదని రైతులకు సరిపడా కరెంటు అందజేసి రైతులను ఆదుకోవాలని వారు అన్నారు. రికార్డు పరిశీలించిన వారిలో రాయరపు వెంకన్న,నన్నే బోయిన చంటి, వల్లపు వీరన్న, గడ్డం శ్యామ్ సుందర్ రెడ్డి, రమావత్ నరేందర్,వాంకుడోత్ జయకృష్ణలు ఉన్నారు.

## సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం జిల్లాధ్యక్షుడిగా పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్ ఎన్నిక

**వాస్తవం : తిరుమలగిరి**



తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన సాంస్కృతిక సారథి గాయకుడు పాల కుర్తి శ్రీకాంత్ గౌడ్ తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా రెండవ సారి ఎన్నికయ్యారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కార్యవర్గ కమి టీ ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేడిపల్లి వేణు, గౌరవ అధ్యక్షులుగా వెన్నె ల నాగరాజు, ఉపాధ్యక్షులు ఈర్ల సైదులు, కోశాధికారిగా పాక ఉపేందర్, సహాయ కార్యదర్శిగా నెమ్మాది స్రవంతి, ప్రచార కార్యదర్శిగా పోతరాజు శిరీష, గౌరవ సలహా దారుగా కుందమల్ల నాగలక్ష్మి, టీం లీడర్స్, గంట బిక్షపతి, గౌరవ సభ్యులు గడ్డం ఉద య్, మాగి శంకర్, పల్లెల రాము, లక్ష్మణ్, చల్లా లక్ష్మి, మద్దిరాల మంజుల, ములకల పల్లి మల్లమ్మ, సిరిపంగి రాధలు ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పాల కుర్తి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని సాంస్కృతిక సారథి కళాకారులందరూ తన పై నమ్మకంతో రెండవ సారి కూడా తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కళాకారులందరికి కృతజ్ఞతలు తెలిపారు. కళాకారుల సమస్యల పరిష్కారం కోసం సంఘం కృషి చే స్తుందని, రాష్ట్రస్థాయిలో హక్కుల సాధన కోసం జిల్లా కమిటీ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతుందన్నారు. కళాకారుల కష్టసుఖాల్లో తోడుగా నిలిచి, వారికి అండగా ఉంటుందని తెలిపారు.

# దోమల నివారణపై ప్రత్యేక దృష్టి

### కళ్ళకల్ గ్రామంలో డ్రై డే కార్యక్రమం



**వాస్తవం : మనోహరాబాద్ :**

మనోహరాబాద్ మండలంలోని కళ్ళకల్ గ్రామంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు,ఆరోగ్య సిబ్బందితో కలిసి గ్రామంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి దోమల వృద్ధికి అనుకూలంగా ఉన్న పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా ఇళ్ల పరిసరాల్లో,నీటి నిల్వ ప్రాంతాల్లో దోమల లార్వా వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,కొబ్బరి బొండాలు,పాత టైర్లు,ఖాళీ పాత్రలు, ఇతర వస్తువుల్లో నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది డెంగీ,మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రతి కుటుంబం తమ ఇంటిని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వారానికి ఒకరోజు డ్రై డే పాటించి నీటి నిల్వలను పూర్తిగా తొలగించాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరిచేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా అవసరమైన సూచనలు,అవగాహన కల్పిస్తూ ఆరోగ్య సిబ్బంది గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి,గ్రామపంచాయతీ సిబ్బంది,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు..

### జాతీయ పోషణ మాసం కార్యక్రమంలో

# పాల్గొన్న ప్రేమ్ ప్రసాద్



**వాస్తవం : తిరుమలగిరి**

తిరుమలగిరి మండలం కోక్య నాయక్ తండా అంగన్వాడీ కేంద్రంలో జాతీయ తొమ్మిదవ పోషణ మాసం సందర్భంగా గ్రామ సర్పంచ్ గుగులోతు ప్రేమ్ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు రక్తహీనత రాకుండా ఆకుకూరలు, పప్పులు, చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ప్రోటీన్స్, విటమిన్స్, మినరల్స్ ఉండే ఆహారం తీసుకోవాలన్నారు. గర్భవతులు, బాలింతలు స్థానిక అంగన్వాడి కేంద్రంలోనే భోజనం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.డి. కైరున్నిసా మాట్లాడుతూ వెయ్యి రోజుల, ముర్రుపాల ప్రాముఖ్యత గురించి అనగా గర్భిణిగా ఉన్న 270 రోజులు మరియు బిడ్డ పుట్టినంక రెండు సంవత్సరాలు ఈ మొ త్తం కాలాన్ని వెయ్యి రోజులుగా గుర్తించి పాటించవలసిన జాగ్రత్తల గురించి వివ రించారు. అంతేకాకుండా గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా ప్రభుత్వ దవాఖాన లోనే ప్రసవం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగ లక్ష్మీ, వార్డ్ మెంబర్స్ వెంకన్న, రాజు, అంగన్వాడి టీచర్స్ రజిత, విజయలక్ష్మి, ఏఎన్ఎమ్ యశోద, ఆశ వర్కర్ సావిత్రి, గర్భవతులు, బాలింతలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై అదుపుతప్పిన ట్రక్

### తృటిలో తప్పిన పెను ప్రమాదం



**వాస్తవం : మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి శివారు లో 44వ జాతీయ రహ దారిపై శుక్రవారం ఐటీసీ పరిశ్రమకు చెందిన ట్రక్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. రోడ్డుపై వెళ్తున్న సమయంలో ట్రక్ అదుపుతప్పడంతో ఒక్కసారిగా బోల్తా పడినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన సమయంలో సమీపంలో వాహనాలు, ప్రయాణికులు ఉండటంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. అయితే అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణాపాయం సంభవించలేదు. ప్రమాదంతో ట్రక్ రహదారి పక్కకు ఒరిగి ఉండటంతో కొంతసేపు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ట్రక్‌ను పక్కకు తరలించి రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.






# తాగునీటి సమస్యకు నిధులు మంజూరు



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రూ. 11.75 లక్షలు మంజూరు చేశారు. అలాగే మూడపల్లి గ్రామంలో తాగునీటి సమస్యకు రూ. 2 లక్షలు మంజూరు చేయించారు. ఆది శ్రీనివాస్‌కు జన్మదినం శుభాకాంక్షలు తెలుపుతూ తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేయించినందుకు కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుర్తి గ్రామపం చాయతీ సర్పంచ్ పులి సత్యం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దారం రామచంద్రం,పులిసే అంజి, ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి



**వాస్తవం : తిరుమలగిరి**

సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీదర్ రెడ్డి శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఎరువుల షాపులను మండల వ్యవసాయ అధికారి సిహెచ్ నాగేశ్వరరావు తో కలిసి తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ డీలర్లు అందరూ సేల్స్ స్టాక్ రిజిస్టర్లు ఖచ్చితంగా మెయింటేన్ చేయాలని, ఫర్టిలైజర్ యాప్ ను ఎప్పటికప్పుడు అప్డేట్‌గా ఉంచుకోవాలని సూచించారు. రైతులకు అమ్మకం చేసే ఎరువులను ఇతర మందులతో లింకు చేస్తూ ఎమ్మార్పి ధరల కంటే అధిక రేటుకు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నర్సింగాపూర్‌లో పోషణ మాస కార్యక్రమం



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరమ్మ మాట్లాడుతూ... గర్భవతులు, బాలింతలు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లల యొక్క మానసిక అభివృద్ధి కొరకు వెయ్యి రోజుల ప్రణాళిక గురించి అవగాహన కల్పించారు. పిల్లల్లో ఈ వయసులో మెదడు, శరీరము వేగంగా అభివృద్ధి చెందుతుందని, ఈ వయసు పిల్లల యొక్క అభివృద్ధిపై తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. తల్లితండ్రులతో పోషన్ మాసం యొక్క ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లైసెట్టి భూపతి, గ్రామ సర్పంచ్ మరాటి మల్లిక్, ఉప సర్పంచ్ జీవన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కళ జ్యోతి, అంగన్ వాడీ టీచర్ శోభ, వార్డు సభ్యులు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.




# నిబంధనలకు అనుగుణంగా పరిశ్రమలకు అనుమతి ఇవ్వాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులతో సమీక్ష**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు నిబంధనలకు అనుగుణంగా అనుమతులు ఇవ్వాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమల, ఆయా శాఖల ఉన్నతాధికారులతో శుక్రవారం నిర్వహించారు. ముందుగా టీజీ ఐ పాస్, టీ ప్రైడ్ కింద ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? అనుమతి కోసం ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి?. ఏ ఏ కారణాలతో నిలిచిపోయాయో ఆయా శాఖల ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. టీజీ ఐ పాస్ కింద 44, టీ ప్రైడ్ కింద 83 దరఖాస్తులకు అనుమతులు జారీ అయ్యాయని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.....జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో అనుమతులు జారీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజీవ్ కుమార్, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ బిఎం అనిల్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సంగీత, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, కమర్షియల్ ట్యాక్స్ అధికారి కిరణ్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఎన్ పీడీసీఎల్, టీజీఐఐసీ, పీసీబీ అధికారులు శ్రీనివాస్, విక్రమ్, కనకజ్యోతి, డీటీసీ పీఓ అన్సార్, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో హాస్టల్ వార్డెన్

**చర్లలో ఏసీబీ దాడి : రూ.14 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్టి హాస్టల్ వార్డెన్**

**వాస్తవం : చర్ల**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్యనారాయణపురం ఎస్టి బాలుర వసతి గృహంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం మెరుపు దాడి నిర్వహించారు. కుక్ జీతం విడుదల కోసం లంచం తీసుకుంటున్న వార్డెన్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సత్యనారాయణపురం ఎస్టి బాలుర హాస్టల్‌లో కుక్‌గా పనిచేస్తున్న వ్యక్తికి రావాల్సిన జీతం చెల్లించేందుకు హాస్టల్ వార్డెన్ భూక్యా వాల్సింహా రూ.14 వేలు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణ. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.ఫిర్యాదును పరిగణన లోకి తీసుకున్న ఖమ్మం ఏసీబీ డి.ఎస్.పి వై.రమేష్ బృందం పక్కా ప్రణాళికతో వల పన్నింది. రసాయనం పూసిన నోట్లను బాధితుడి ద్వారా వార్డెన్‌కు ఇప్పించి, రూ.14 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడి నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు డి.ఎస్.పి వై.రమేష్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం అడిగితే 1064 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే ఫిర్యాదులపైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఘటనపై తదుపరి విచారణ కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

# మట్టిని కాపాడితేనే వ్యవసాయం అభివృద్ధి

**మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్**



**వాస్తవం : రామగిరి:**

కల్వచర్ల గ్రామంలోని గోకుల్ నగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన మట్టి గణపతి మండపాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్,ఏఇవో అరవింద్, ఆదివారంపేట ఏఇవో రమేష్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా గణపతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గోకుల్ నగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో వరుసగా తొమ్మిది రోజుల పాటు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.మట్టి గణపతిని ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు మంచి సందేశాన్ని అందిస్తున్నారని అన్నారు.మట్టిని,ప్రకృతిని, భూమిని కాపాడుకుంటేనే వ్యవసాయానికి భవిష్యత్తు ఉంటుందని,మట్టి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. అనంతరం గణపతి మండపం కమిటీ సభ్యులు మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గోకుల్ నగర్ యాదవ సంఘం కమిటీ సభ్యులు, భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమక్షంలోనే భూముల రీ సర్వే చేయాలి

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**పొరపాట్లు లేకుండా**

**భూ వివరాల రికార్డులు నమోదు చేయాలి**

**వాస్తవం : చిగురుమామిడి:**



భూముల రీ సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని,భూముల రీ సర్వేను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా రెవెన్యూ అధికారులను ఆదేశించారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లిలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను శుక్రవారం కరీంనగర్ ఆర్డీవో షర్మిలతో కలిసి కలెక్టర్ చిత్రా మిశ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.భూముల రీ సర్వే చేస్తున్నపుడు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.సర్వే చేస్తున్న అధికారులతో మాట్లాడారు. ఇప్పటివరకు జరిగిన భూ సర్వే పురోగతిపై పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.భూముల రీ సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.సర్వే నిర్వహించే ముందు సంబంధిత రైతులకు తప్పనిసరిగా ముందస్తు సమాచారం అందించాలన్నారు,వారి సమక్షంలోనే సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అధునాతన సాంకేతిక పరికరాలతో సర్వే చేస్తున్నందున, హద్దుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా రికార్డులను నమోదు చేయాలని ఆదేశించారు.కాగా గ్రామంలో ఇప్పటి వరకు 605 ఎకరాల భూ రీ సర్వే పూర్తయిందని తహసీల్దార్ కనకయ్య జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ఉల్లంపల్లిలో ఆయిల్ ఫామ్ నర్సరీ ఏర్పాటుకు ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ చిత్రా మిశ్రా పరిశీలించారు.ఆయిల్ ఫామ్ సాగుకు కేటాయించిన స్థలానికి సంబంధించిన వివరాలను ఆర్డీవో షర్మిల,తహసీల్దార్ కనకయ్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నర్సరీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా వారి వెంట గ్రామ సర్పంచ్ అలువాల శంకర్, ఆర్ఐ నాగరాజు,సర్వే సిబ్బంది,ఆయా శాఖల మండల అధికారులున్నారు.

# చూశారా...

# విద్యుత్ శాఖ వింతలు

**ఐరన్ పోల్స్ తీసేది లేదు**

**వంగిన పోన్స్ ముట్టేది లేదు**

**కరెంటు పోతే వేయడం వరకే**

**వారి డ్యూటంటా**

**ఏది అడిగినా.. ఏండ్ల కాలంగా**

**ఎక్సిమేషన్ వేస్తున్నామని జవాబు**

**వాస్తవం : మందమర్రి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణం .. మున్సిపాలిటీలో గత కొన్ని ఏండ్లుగా కరెంటు అధికారుల అలసత్వం కొట్టొచ్చినట్లుగా కనబడుతుంది. వివరాల్లోకి వెళితే... మందమర్రి పట్టణ నడిరోడ్డుపై పాత బస్టాండ్( చౌరస్తా) ప్రాంతంలోని మైసూర్ బేకరీ ముందు ఉన్నటువంటి కరెంటు స్తంభం గత మూడు సంవత్సరాలుగా విరిగి బయటకి ఇనుప తీగలు కనపడుతూ.. ఒక పక్కకు వంగి ప్రమాదంగా మారింది. ఈ విషయం కరెంటు అధికారులకు అందరికీ అదేవిధంగా మున్సిపాలిటీ కమిషనర్ కి ఎన్నోసార్లు విన్నవించుకున్నారు.అయినా.. ఫలితం శూన్యం .పట్టణ కరెంటు( ఏఈ)ని ఎప్పుడు అడిగిన గత మూడు సంవత్సరాల నుండి ఒకే సమాధానం చెబుతున్నాడు.ఎక్సిమేషన్ వేసాము తొందరలో పని ప్రారంభమవుతుందంటున్నాడు.ప్రమాదం సంభవించి ప్రజల ప్రాణాలు పోతే తప్పా..ఈ కరెంటు అధికారులు చలించరు అనేది ఈ ప్రాంత ప్రజలకు అర్థమైంది. యాపల్ ప్రాంతంలో ప్రజలు నివసిస్తున్న వీధులలో వందలాదిగా ఇనుప కరెంటు స్తంభాలున్నాయి. వాటిని తొలగించండి.వాటి వల్ల కరెంటు షాక్కు గురై ప్రజల ప్రాణాలు, అభం –శుభం తెలియని పిల్లల ప్రాణాలు పోతాయని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా.. అవి సింగరేణివి అంటూ.. వాటిని సింగరేణి వారే తొలగించాలంటూ..ఒక కుంటి సాకు చెప్తూ. . ఈ ప్రమాదకర సమస్యను ప్రతిసారి దాటవేస్తున్నారు. రామన్ కాలనీ ప్రాంతంలో నాలుగు దారులు కలిసే చోటు ,అది ఒక ప్రమాదకర మూలమలుపు కూడా.. అలాంటి ప్రదేశంలో.. ఒకే చోటా రెండు ట్రాన్స్ఫారాలు బిగించారు. అవి ప్రస్తుతం దారిన వెళ్లే వారికి ప్రమాదంగా మారి ఉన్నాయి.వాటిని తొలగించండి లేదా కొంచెం వెనుకకు జరపండని ,ఆ ప్రాంత ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా.. ఎక్సిమేషన్ వేసాము అంటూ.. ఏండ్లు గడుపుతున్నారు. ఆ ట్రాన్స్ఫారాలు చాలా కిందికి ఉన్నాయి, ప్రమాదంగా ఉన్నాయి, రాత్రి పూట కరెంటు వైర్లు కాలిపోతున్నాయి, మంటలు లేస్తున్నాయని ఎన్నిసార్లు వినతులు సమర్పించిన, అప్పటిదప్పుడు మీది –మీది మెరుగులు దిద్దుతూ ..చేతులు దులుపుకుంటున్నారు. కానీ.. శాశ్వత పరిష్కారం మాత్రం చూపలేకపోతున్నారు. ఇలా మందమర్రి పట్టణంలో విద్యుత్తుకు సంబంధించిన సమస్యలు చాలా ఉన్నాయి కానీ.. దాదాపు గత






ఐదు సంవత్సరాలుగా ప్రతి సమస్యకు సాకులు చెప్తూ తప్పించుకుంటున్నారే తప్ప సమస్యను పరిష్కరించే ప్రయత్నం మాత్రం చేయడం లేదు. ఎప్పుడు అడిగినా ..ఎక్సిమేషన్ వేసాము, తొందరలో చేస్తాము . ఎప్పుడు అడిగినా ఇదే సమాధానం అధికారుల నుండి వస్తుంది తప్పా.. ప్రాణాలు తీసే ..ప్రజల సమస్యలు తీర్చాలనే ఆలోచన చేయలేకపోతున్నారు. మరి కరెంట్ అధికారులకు పై అధికారుల నుండి నిధులు అందడం లేదా? లేదా నిధులు వచ్చిన ఆ నిధుల్ని పక్కదోవ పట్టించి కాలం వెళ్ళదిస్తున్నారా.. అనేది నేడు పట్టణ ప్రజల మెదల్లో వస్తున్న అనుమానం .ఈ అనుమానాన్ని నివృత్తి చేసుకోవాల్సిన అవసరం కరెంటు అధికారులకు ఎంతైనా..ఉంది అంటున్నారు పట్టణ మేధావులు, విద్యావేత్తలు ,పలు కుల సంఘాలు నాయకులు ,పలు పార్టీల రాజకీయ నాయకులు మహిళలు విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు.

**వినాయక చవితి సందర్భంగా**

**డీజే, బ్యాండ్ నిర్వాహకులతో జీడిమెట్ల సీ ఐ సమావేశం**



**వాస్తవం ఆర్ సీ: కుత్బుల్లాపూర్ :** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో డీజే నిర్వాహకులు, బ్యాండ్ యజమానులు, సౌండ్ సిస్టమ్ షాపుల నిర్వాహకులతో పోలీసులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పండుగ సమయంలో అధిక శబ్దాన్ని ఉత్పత్తి చేసే డీజేలు, బ్యాండ్లు, ఇతర సౌండ్ సిస్టమ్‌ల వినియోగంపై పోలీసులు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం, పోలీస్ శాఖ నిర్దేశించిన నిబంధనలు, సమయపాలనను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల కారణంగా సాధారణ ప్రజలకు ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా, శబ్ద కాలుష్యానికి అవకాశం లేకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.వినాయక చవితి పండుగను ప్రశాంతంగా, సౌహార్దపూర్వక వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖకు నిర్వాహకులు పూర్తిగా సహకరించాలని పోలీసులు కోరారు.

# ప్రతి వినాయకుడికి రూ.2016ల విరాళం

**సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు**

**వాస్తవం : రామగిరి :**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నెలకొల్పిన ప్రతి వినాయకుడికి రూ.2016/– విరాళం ఇవ్వనున్నట్లు సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపారు.గతంలో మాదిరిగానే తన వంతుగా ఈ విరాళాలు ఇస్తున్నామని తెలిపారు.ప్రతి ఏటా వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన వారందరికి ఈ చిరు కానుక అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో విఘ్నాలు తొలగి ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు.ఈ సందర్భంగా శుక్రవారం రత్నాపూర్ గ్రామ లోని బేగం పేట ఎక్స్ రోడ్ లో పద్మశాలి సంఘం ఏర్పాటు చేసిన ,రాంనగర్ లో బొడ్రాయి వద్ద, గొల్ల వాడ మీద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్దకు వెళ్లి పూజలు నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా

# వినాయక నిమజ్జన వేడుకలు

**వాస్తవం : గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారని తెలిపారు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు పోలీస్ అధికారులు సిబ్బంది తాము ప్రారంభించిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యేలా చూడాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ముఖ్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ శాఖ సూచనల మేరకు ఆయా మండపాల నిర్వాహకులు యువత తగిన జాగ్రత్తలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఇదే విధంగా నిమజ్జనం పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ సూచించారు. అనంతరం పోలీస్ ప్రధాన కార్యాలయంలో గత ఐదు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభాయాత్రను సీపీ శ్రీ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు గణపతి విగ్రహాన్ని డప్పు వాయిద్యాల నడు



మ పోలీస్ అధికారులు సిబ్బంది పిల్లలు మహిళలు కోలాటాలు ఆటపాటలతో ఆనందోత్సాహాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు బీమేష్, శ్రీనివాస్ ఆర్ఐలు శేఖర్, రమేష్, దామోదర్ మల్లేశం సీసీ సందీప్ రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్ ఉపాధ్యక్షుడు తిరుపతి సంయుక్త కార్యదర్శి ఓంకార్ సీపీఓ సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణకు 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలి

### కేంద్ర మంత్రి చౌహాన్‌ను కోరిన సీఎం రేవంత్



**హైదరాబాద్, సెప్టెంబరు 18 :** తెలంగాణకు 9.56 లక్షల ఇళ్లను కేటాయించాలని కేంద్ర గృహనిర్మాణ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆయన్ను మంత్రులు పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి, తుమ్మల, సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులతో పాటు కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంపై కేంద్రమంత్రికి సీఎం వివరించారు. వర్షా భావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయంలో విద్యుత్తు వినియో గం పెరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుం బాలకు ఇళ్లు మంజూరు చేయాలని గత జూలైలో కేంద్ర మంత్రిని సీఎం కోరగా.. కేంద్రం 2 లక్షల ఇళ్లు కేటాయిం చింది. దీనికి తాజాగా కృతజ్ఞతలు తెలిపిన సీఎం.. డిమాండ్ మేరకు మిగతా ఇళ్లనూ కేటాయించాలన్నారు. వ్యవసాయ రంగంలో ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ప్రత్యేక ఎన్నారై కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌ను ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కోరారు. అసెంబ్లీలోని చాంబర్‌లో సీఎంను కలిసిన అద్దంకి దయాకర్, ఝాన్సీరెడ్డిలు ఈ మేరకు వినతిపత్రం ఇచ్చారు. విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ పౌరుల ప్రయోజనాలను పరిరక్షించడానికి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ఎన్నారై కమిషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. విదేశాల్లో ఉంటూ తెలంగాణ పురోభి వృద్ధికి సహకరిస్తున్న ఎన్నారైలు.. ఈ రాష్ట్రంలో వారి ఆస్తుల కు సంబంధించిన వివాదాలను పరిష్కరించునే విష యంలో సవాళ్లను ఎదుర్కొంటున్నారని సీఎం దృష్టికి తెచ్చారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో తక్షణ మార్గదర్శ కత్వం, సమ న్వయం అందించడం, విదేశీ తెలంగాణ సంస్థలకు-రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు మధ్య బలమైన అనుసంధానాన్ని ఏర్పాటు చేయడం ఇందులో భాగమని పేర్కొన్నారు.

# బోడుప్పల్‌లో అక్రమ షెడ్ల జోరు

**అధికారులపై సెటిలర్స్ ఫోరం ఫైర్**

**బోడుప్పల్ సర్కిల్ లో అక్రమ కట్టడాలపై సెటిలర్స్ ఫోరం**

**కన్వెర్జ్ కమిషనర్, సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధం!**

**విచ్చలవిడిగా అక్రమ షెడ్లు.. బోడుప్పల్ సర్కిల్‌లో ఏం జరుగుతోంది?**

**బోడుప్పల్‌లో అక్రమ నిర్మాణాలకు బ్రేక్ వేయండి**

**అక్రమ షెడ్లతో ప్రభుత్వ ఆదాయానికి గండి**

**బోడుప్పల్ అధికారులపై ఫోరం ఆగ్రహం**

**ఫ్రీ విలేజ్ ఎదురుగా అక్రమ షెడ్ల హంగామా**

**అధికారులకు సెటిలర్స్ ఫోరం అల్టిమేటం**

**మేడిపల్లి : వాస్తవం**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ ఫ్రీ విలేజ్ కాలనీ ఎదుట విచ్చలవిడిగా అక్రమ షెడ్లు వెలుస్తున్నాయని బోడుప్పల్ సెటిలర్స్ ఫోరం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఫోరం ప్రతినిధులు ఆరోపించారు. అక్రమ షెడ్ల కారణంగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలకు వి



రుద్ధంగా నిర్మిస్తున్న షెడ్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులను కోరారు. అధికారులు స్పందించకపోతే మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని, అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి సైతం బోడుప్పల్ సర్కిల్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాల అంశాన్ని తీసుకెళ్తామని సెటిలర్స్ ఫోరం ప్రతినిధులు తెలిపారు. అక్రమ నిర్మాణాలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలి

**సీపీ గౌష్ ఆలం**

**శంకరపట్నం : వాస్తవం**

విద్యార్థులు చిన్ననాటి నుంచే తమ భవిష్యత్ లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో కష్టపడాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సూచించారు. శంకరపట్నం మండలం మెట్‌పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన "పోలీసులు మీకోసం" కార్యక్రమానికి సీపీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, తల్లిదండ్రులకు భవిష్యత్ ప్రణాళిక, లక్ష్య సాధనపై అవగాహన కల్పించారు. విద్యార్థులను వారి భవిష్యత్ లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుని, ప్రతి విద్యార్థికి గోల్ కార్డు రూపొందించి, ఫోటో ఫ్రేమ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, తన తండ్రి ఆర్మీలో పనిచేయడం వల్ల చిన్ననాటి నుంచే యూనిఫాం సర్వీస్‌పై ఆసక్తి ఏర్పడిందని, అదే లక్ష్యంగా పెట్టుకుని కష్టపడి 25 ఏళ్ల వయసులో ఐపీఎస్ సాధించానని తన స్వీయ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. కేవలం లక్ష్యాన్ని చేరుకోవడం మాత్రమే కాకుండా, ఆ లక్ష్యం వెనుక ఉన్న 'పర్పస్'ను నెరవేర్చడం అత్యంత ముఖ్యమని అన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని, అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని సీపీ హెచ్చరించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ, చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన డ్రగ్స్ వ్యతిరేక స్కిట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మెట్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను సీపీ ప్రారంభించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులకు హెల్మెట్లు, విద్యార్థులకు వాలీబాల్, క్యారమ్ బోర్డు




లు, ఇతర క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. మండపాల వద్ద నిర్వహిస్తున్న పాయింట్ బుక్‌లను సీపీ తనిఖీ చేసి, సిబ్బంది విధులు, భద్రతా చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా పోలీసు, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీపీ మాధవి, ఎస్సై శేఖర్, సర్పంచ్ కుమార్ యాదవ్, ఎంఈఓ లక్ష్మీనారాయణ, ఏఎస్ఐ సంపత్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్జీ 3 పరిధిలో నెలకొన్న

# పలు సమస్యల పై జిఎంకు వినతిపత్రం

### టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య

**వాస్తవం : రామగిరి**



అర్జీ 3 పరిధిలో నెలకొన్న పలు సమస్యల పై జిఎంకు టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సెంటినరీ కాలనీ నుండి గోదావరిఖని వెళ్లు కోల్ కారిడార్ రోడ్డు గుంతల మయమై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ఈ రోడ్డును వెంటనే బీటీ రెన్యువల్ చేయించడం,ప్రధానరోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల వలన రోడ్డుపై వస్తున్న వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నందున వాటిని తొలగించాలి అని, పన్నూరు చౌరస్తా నుండి జిఎం ఆఫీస్ మీదుగా అడ్రియాల గని మూల మార్పు రోడ్డు వరకు ఉన్న రహదారి పూర్తిగా గుంతల మయమై ప్రమాదాలకు కారణమవుతున్నది.పోలీస్ స్టేషన్, రెవెన్యూ,ఎంపీడీవో,జనరల్ మేనేజర్ కార్యాలయాలతో పాటు ప్రముఖ జేఎన్టీయూ కాలేజ్,అడ్రియాల గనికి వెళ్ళు ప్రధాన రహదారి ఇది.వెంటనే ఈ రోడ్డును మరమ్మత్తు చేయించాలి లేదా పునర్నిర్మించాలి అని,పెద్దపెల్లి -మంథని మార్గంలోని ప్రధాన రహదారి సెంటినరీ కాలనీ వద్ద జోన్ 1,జోన్ 2 మరియు సి 2 క్వార్టర్లకు వెళ్ళు అప్రోచ్ రోడ్లను కంకర వేసి బిటి వేయకుండా వదిలేశారు.దీంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.వెంటనే అప్రోచ్ రోడ్లపై తారు నిర్మించేలా చర్యలు తీసుకోవాలి అని,ఓసిపి 2 మైన్ ముందు ప్రధాని రహదారి వద్ద డివైడర్లకు వార్నింగ్ సిగ్నల్స్ కానీ రేడియం సిగ్నల్స్ కానీ లేవు.సరైన వెలుతురు లేక వాహనాలు వేగంగా వచ్చి డివైడర్లను ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి.ఇక్కడ డివైడర్లకు రేడియం ఇండికేటర్స్ మరియు బ్లింక్ లైటింగ్ ఏర్పాటు చేయించాలి,ఓసిపి 2 ఆఫీస్ కి వెళ్లే ప్రధాన రహదారి కంకర వేసి నిర్మాణాన్ని మధ్యలోనే నిలిపివేశారు వెంటనే బీటీ పనులను పూర్తి చేయించాలి, ఓసిపి 2 గని ప్రధాన రహదారి వద్ద రిక్వెస్ట్ బస్సు స్టాప్ ఏర్పాటు చేసి షెల్టర్ ను నిర్మించాలి,రాణి రుద్రమదేవి స్టేడియంలో వాకింగ్ ట్రాక్ ను గ్రేడింగ్ చేయించి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలి,స్టేడియం గ్రౌండ్ లో అసాంఘిక కార్యకలాపాలను నిరోధించే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.అని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి,సెంట్రల్ నాయకులు దేవ శ్రీనివాస్,రమ్యా రెడ్డి, డివిజన్ నాయకులు దాసరి మల్లేష్,గండి శ్రీనివాస్,పెద్ది స్వామి,ఫిట్ సెక్రటరీలు గీటుకు శ్రీనివాస్,రవిశంకర్,చిప్ప సురేష్,సైన్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ధన్వంతరి దవాఖాన సీజ్

### బాధితుడి ఫిర్యాదుతో చర్యలు



**వాస్తవం:హుస్నాబాద్ :**

అనుమతులు లేకుండా నడుస్తూ, కనీస వైద్య విద్యార్హతలు లేకపోయినా విరిగిన ఎముకలకు అల్లోపతి మందులు ఉపయోగిస్తూ నాటు వైద్యం అందిస్తున్న హుస్నాబాద్ పట్టణంలోని ధన్వంతరి ఎముకల దవాఖాన ను అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. సిద్దిపేట రోడ్డులోని ఈ దవాఖానలో చికిత్స పొందిన ఓ బాధితుడికి వైద్యం వికటించి అంగ వైకల్యం ఏర్పడింది. దీంతో బాధితుడు అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదుపై స్పందించిన మీర్జాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, హుస్నాబాద్ తహసిల్దార్ లక్ష్మారెడ్డి, స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఎస్సై లక్ష్మారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం బృందం దవాఖానపై ఆకస్మిక దాడి నిర్వహించారు. ఇందులో ఎలాంటి అనుమతి పత్రాలు, అర్హతలు లేవని తేలడంతో దవాఖానలోని అల్లోపతి మందులు, ఇతర వైద్య సామగ్రిని స్వాధీనం చేసుకొని, దవాఖానను పూర్తిగా సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# మున్సిపల్ కమిషనర్ మౌనం వెనక ఆంతర్యం ఏంటి?

### ఎమ్మార్వో నాలా పర్మిషన్ ఇవ్వడం వల్లే సమస్య ఉత్పన్నం

### వెంచర్లపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరిన బీఎస్పీ నాయకుడు పచ్చిమట్ల రవీందర్ గౌడ్

**వాస్తవం : హుస్నాబాద్**




అక్రమ వెంచర్లపై కొరడా ఝలిపించాల్సిన మున్సిపల్ కమిషనర్ మౌనం వెనుక ఆంతర్యం ఏమిటో చెప్పాలని, ఎమ్మార్వో నాలా పర్మిషన్ ఇవ్వడం వల్లే సమస్య ఉత్పన్నమైందని బీఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ వెంచర్లు చేస్తూ కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు నిబంధనలకు విరుద్ధంగా మున్సిపాలిటీకి రావలసిన నాలుగు శాతం భూములను అమ్ముకుంటున్నారని చెప్పారు.గుంటలవారీగా ఎమ్మార్వో నాల పర్మిషన్ ఇవ్వడం వల్ల ఈ సమస్య ఉత్పన్నం అవుతుందని, ఈ అక్రమ వెంచర్లకు మున్సిపల్ కమిషనర్, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, మండల రెవెన్యూ శాఖ అధికారులు ఉదాసీన వైఖరి వల్లే మునిసిపాలిటీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. అక్రమ వెంచర్లలో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యం,ఇవేమీ కలిపించకుండా కొనుగోలుదారులకు అమ్ముతున్నారని ఆరోపించారు. ఇటువంటి వెంచర్లలో ప్రభుత్వమే సిసి రోడ్లు, విద్యుత్ సౌకర్యం, డ్రైనేజీ కల్పించడం వల్ల ప్రభుత్వానికి తీవ్ర నష్టం వస్తుందని,కొందరు అధికారులు మామూళ్ల మత్తులో ప్రజలకు తీవ్ర నష్టం చేస్తు, కొందరు మంత్రి పేరు కూడా వాడుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. ఇటీవల ఒక సర్వే నెంబరు గల వెంచర్ లో కొందరు కౌన్సిలర్లు రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొరడా ఝలిపించవలసిన ఇటువంటి అక్రమ వెంచర్లపై మున్సిపల్ కమిషనర్ మౌనంగా ఉండటంలో అంతర్యం ఏమిటో చెప్పాలని బీఎస్పి పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఇట్టి వెంచర్లపై అధికారులు చర్యలు తీసుకోకపోతే సి డి ఎం ఏ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మారేపల్లి సుధాకర్, ఎలుగందుల శంకర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపంలో కుంకుమ పూజ, అన్నదానం

**వాస్తవం : కోనరావుపేట**





కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో వినా యక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపంలో శుక్రవారం చైతన్య యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం భక్తులు, స్థానికులకు అన్నదానం ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాన్ని చైతన్య యూత్ సభ్యులు సమన్వయంతో నిర్వహించారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

### శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

**వాస్తవం : హుస్నాబాద్**



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత యామ రాజును శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ సన్మానించారు. హుస్నాబాద్ పట్టణంలోని ఎస్ ఆర్ ఎల్ కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం రోజున ముదిరాజ్ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ హాజరయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన కట్కూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు యామ రాజు ను సన్మానించిన అనంతరం మాట్లాడుతూ, ఉపాధ్యాయుడు రాజు విధులు నిర్వహించే చోటే పదేళ్లపాటు స్థానికంగా నివాసం ఉంటూ తన పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడం, పాఠశాలల బలోపేతానికి కృషి చేయడం, విద్యా బోధనలో మరియు సామాజిక కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ కేడీసీసీ వైస్ చైర్మన్ పింగిలి రమేష్,కరీంనగర్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్య క్షులు గూడెల్లి తిరుపతి, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య,హుస్నాబాద్ మత్స్యకార సొసైటీ అధ్యక్షులు పొన్నం మల్లయ్య,ముదిరాజ్ మహసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్, అక్కన్నపేట మండల మత్స్యకార సొసైటీల అధ్యక్షులు గంగాధరి రాజయ్య, ముదిరాజ్ మహసభ సీనియర్ నాయకులు భాషవేని రాజయ్య తో పాటు గోనెల సంపత్,బొల్లి రాజు తదితరులుపాల్గొన్నారు.

## వినాయక మండపాలను సందర్శించిన

# మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి

**ముఖ్య అతిథులుగా పాల్గొని**

**అన్నప్రసాద వితరణను ప్రారంభించిన ప్రముఖులు**

**మేడిపల్లి : వాస్తవం**

మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని బోడుప్పల్ సర్కిల్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎన్ఐఎన్ కాలనీ, రోడ్ నంబర్ 04 లోని వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి గారు, మాజీ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్  ముఖ్య అతిథులుగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కూడా సింగిరెడ్డి పద్మారెడ్డి, తోటకూర అజయ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాటు మేడ్చల్ జిల్లా బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ డివిజన్



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక కళ్యాణ్, చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. నాయకులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. అనంతరం భక్తులకు, కాలనీవాసులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, గంగపుత్ర సంఘం సభ్యులు, కాలనీవాసులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బోడుప్పల్ గణేష్ ఉత్సవాల్లో

# పాల్గొన్న మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

**మేడిపల్లి : వాస్తవం**

బోడుప్పల్ డివిజన్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న నేపథ్యంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పలు గణేష్ మండపాలను సందర్శించారు. ఎన్ఎన్ కాలనీ,కళా నగర్,హేమా నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు, యువత సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమాల్లో బోడుప్పల్ డివిజన్ మాజీ అధ్యక్షులు పో



గుల నరసింహారెడ్డి, బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు బొమ్మక్ కళ్యాణ్, చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షులు పొగుల దిలీప్ రెడ్డి, ధనాల యాదగిరి, సుమన్ నాయక్, విశ్వం గుప్తా సింగిరెడ్డి పద్మా రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## లద్నూరు పాఠశాలకు

# త్వరలోనే 'సోషల్' ఉపాధ్యాయుడి నియామకం

**పదో తరగతి విద్యార్థుల ఇబ్బందులపై**

**జడ్పీ సీఈవో రమేష్ తక్షణ స్పందన**

**ఎంఈవోకు స్పష్టమైన ఉత్తర్వులు జారీ**

**సర్పంచ్ రేణుక కనకరాజు చొరవకు గ్రామస్తుల ప్రశంసలు**

**వాస్తవం : మద్దూరు**

మద్దూరు మండల పరిధిలోని లద్నూరు ప్రభుత్వ పాఠశాలలో గత నాలుగు నెలలుగా వేధిస్తున్న సోషల్ సబ్జెక్టు ఉపాధ్యాయుడి కొరతకు తెరపడింది. ఉపాధ్యాయుడు పదవీ విరమణ చేయడంతో బోధన నిలిచిపోయి, రాబోయే వార్షిక పరీక్షల వేళ పదో తరగతి విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్న విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గ్రామ సర్పంచ్ రేణుక కనకరాజు దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ తక్షణమే సిద్దిపేట జిల్లా జడ్పీ సీఈవో,డిఈఓ రమేష్‌ను నేరుగా కలసి సమస్య తీవ్రతను వివరించారు. పదో తరగతి విద్యార్థులు విద్యాపరంగా నష్టపోకుండా వెంటనే ఉపాధ్యాయుడిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ వినతిపై సానుకూలంగా స్పందించిన జడ్పీ సీఈవో రమేష్, లద్నూరు పాఠశాలలో సోషల్ సబ్జెక్టు బోధించేందుకు తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సంబంధిత మండల విద్యాశాఖాధికారిని ఆదేశిస్తూ ఉత్తర్వుల ప్రతిని



అందజేశారు. విద్యార్థుల సమస్యపై వేగంగా స్పందించిన జడ్పీ సీఈవోకు సర్పంచ్ రేణుక కనకరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# గర్భిణీలు అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలి



**వాస్తవం : తిరుమలగిరి**

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు నెల్లి బండ తండాలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ కందుకూరు మంగమ్మ మాట్లాడుతూ బాలింతలు,గర్భిణీ స్త్రీలు అంగన్వాడి కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తక్కువఖర్చు తోటి ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు,బాలింతలు,పిల్లలు అందరూ కూడా ఆరోగ్యవంతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం సంకేపల్లి అనిత,అంగన్వాడి టీచర్ పద్మ,అనూష తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**రోగులకు పండ్లు పంపిణీ**



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాబస్టాండ్ వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసే స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్,ఆత్మ వేములవాడ డివిజన్ కన్వీనర్ ముస్కు ముకుంద రెడ్డి,రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,డైరెక్టర్లు శ్రీనివాస్,మధుకాంగ్రెస్ పార్టీ నాయకులు దూది శ్రీనివాస్ రెడ్డి,పులి నరేష్,ఆదిత్య రెడ్డి,అజయ్ కుమార్,నర్సయ్య, ప్రసాద్,ధర్మపురి శ్రీనివాస్,దేవ స్వామి,తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆది శ్రీనివాస్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముందుకు సాగుతున్నాయని, నిండు నూరేళ్లుగా ఉంటూ ఆది శ్రీనివాస్ రాష్ట్ర మంత్రిగా ఎదగాలని ఆకాంక్షించారు.



# కామ్రేడ్ చిలుముల రాజయ్యకు ఘన నివాళులు

**వాస్తవం : గోదావరిఖని**

సిపిఐ లెనిన్ నగర్ శాఖ మాజీ కార్యదర్శి కామ్రేడ్ చిలుముల రాజయ్య ఆకస్మాత్తుగా చనిపోవడం బాధాకరమైన విషయమని సిపిఐ శ్రేణులు ఒక ప్రకటన లో తెలిపారు. చనిపోయిన రాజయ్య పార్థివదేశ దేహాన్ని సందర్శించి పార్థివ దేహం పై పార్టీ అరుణ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు రాజయ్య మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. లెనిన్ నగర్ శాఖ లో పార్టీ నిర్మాణానికి విశేషంగా కృషి చేశాడని నాలుగు దశాబ్దాలుగా ఒకే జెండా కింద ఉండి పార్టీ కి సేవలు అందించడం గొప్ప విషయం అని కొనియాడారు కామ్రేడ్ చిలుముల రాజయ్య మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు నివాళులర్పించిన వారిలో సిపిఐ



రాష్ట్ర సభ్యులు రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోషిక మోహన్ గౌతం గోవర్ధన్ సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె కనకరాజ్ సిపిఐ నాయకులు తాళ్లపల్లి మల్లయ్యసిరిసిల్ల మల్లేష్, అసాల నవీన్ కె జగన్ తాల్లపల్లి శంకర్ శ్రీనివాస్ ఉన్నారు.

# ఓసిపి 5లో నూతన యంత్రాలను ప్రారంభించిన యాజమాన్యం

**హాజరైన గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు**

**వాస్తవం : గోదావరిఖని**

సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె ఓసిపి 5 లో శుక్రవారం 6.4 క్యూబిక్ మీటర్ లోడర్ మరియు 1 క్యూబిక్ మీటర్ షవల్ యంత్రాలను ఘనంగా ప్రారంభించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు బోగ సతీష్ బాబు ఒక ప్రకటన లో తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి రామగుండం రీజియన్ ఏజీఎం రమేష్, ఓసిపి 5 ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్, గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్‌లు పాల్గొని ప్రాజెక్టులో యాజమాన్యం ఏర్పాటు చేసిన కొత్త యంత్రాలను ప్రారంభించారని ఏఐటియుసి కృషి వల్ల యాజమాన్యం ఓసిపి 5 లో కొత్త యంత్రాలు తెప్పించి ప్రారంభించినందుకు సింగరేణి యాజమాన్యానికి ఏఐటియుసి తరపున అభినందనలు తెలుపుతున్నామని ఆయన అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఓసిపి 5 ప్రాజెక్టు మేనేజర్ అనిల్ గబాలే ఏఐటియుసి ఆర్జీ





వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, సహాయ కార్యదర్శి మాదన మహేష్,ఏఐటియుసి ప్రాజెక్టు కార్యదర్శి జి ప్రభుదాస్, ప్రాజెక్టు ఇంజనీర్ శైలేంద్ర కుమార్, అలాగే ఓసిపి-5 కి చెందిన అధికారులు యూనియన్ నాయకులు కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ పాశం విష్ణువర్ధన్ రావు**

**వాస్తవం : అడ్డగూడూరు**

ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోటమర్తి గ్రామ సర్పంచ్ పాశం విష్ణువర్ధన్ రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని రకాల వ్యాధుల నివారణకు ప్రత్యేక వైద్య బృందం గ్రామానికి వచ్చి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తే ప్రజలందరు చికిత్సలు చేయించు కోవాలన్నారు. వైద్యుల సూచనలు తప్పకుండ పాటించి మందులు వాడితే వ్యాది నయం అవుతుందని తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అం



దజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుంభం శ్రీశైలం, వార్డు సభ్యులు మందుల అనసూర్య, చిప్పల పెల్లి గిరిబాబు, చిత్తలూరి శ్రీరాములు, ఆకుల రాంబాబు, ఎనుగుల విమల, వైద్య బృందం డా. అక్షిత్(జనరల్ మెడిసిన్), డా. దివ్య(గైనకాలజీ),డా. అవని(అర్థోపెడిక్), సునీత, ప్రియ, ఓబుల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు,రోగులు పాల్గొన్నారు.

**డిజిటల్ మీడియా ఈ పేపర్ వర్కింగ్ జర్నలిస్టు ఫోరం**

# జిల్లా ఉపాధ్యక్షులుగా బాదే వెంకటేశం నియామకం

**వాస్తవం : గోదావరిఖని**

పెద్దపెల్లి జిల్లా డిజిటల్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షునిగా బాదే వెంకటేశం( జ్ఞానతెలంగాణ) రిపోర్టర్ ను జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్ నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్ మాట్లాడుతూ,మన డిజిటల్ ఈ పేపర్ యూనియన్‌ను స్థాపించింది జర్నలిస్టుల సమస్యలు మన యొక్క హక్కులు సాధించడం కోసం ముందు ఉండి పోరాటం చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బాదే వెంకటేశం మాట్లాడుతూ నా నియమాకానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్‌కి జిల్లా ఉపాధ్యక్షుడు గద్దెల అనిల్ కుమార్‌కి జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి స్వామిలకు బాదే వెంకటేశం కృతజ్ఞతలు తెలిపారు.



## నవోదయ పోటీ పరీక్ష పుస్తకాల పంపిణీ



**వాస్తవం : మద్దూరు**

గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఆర్కా ఫౌండేషన్ ఉచితంగా నవోదయ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసింది. గత జూన్‌లో స్కూల్ బ్యాగులు,స్టీల్ బాటిళ్లు అందించిన ఈ సంస్థ, నెల రోజుల్లోనే మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మండలంలోని కూటిగల్, తోర్నాల, బెక్కల్ గ్రామాల్లో పర్యటించిన ఫౌండేషన్ ప్రతినిధులు, తల్లిదండ్రులకు నవోదయ విద్యపై అవగాహన కల్పించారు. అనంతరం 5వ తరగతి విద్యార్థుల వివరాలు సేకరించి సొంతంగా అప్లికేషన్లు పూర్తి చేశారు. శుక్రవారం ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బూరుగు సుధాకర్,సుందరగిరి చందు,గుండె ఉదయ్,గుండె అరుణ్,నల్ల రాజేష్,దాసారం బాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఆర్కా ఫౌండేషన్ ప్రతినిధుల సేవా కార్యక్రమాలపై స్థానికులు,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

**బాలల రక్షణకు**

## ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి

**పోక్సో చట్టంపై అవగాహన అవసరం**



**వాస్తవం : తంగళ్ళపల్లి**

బాలలపై లైంగిక నేరాలను అరికట్టడం,బాలల హక్కులను పరిరక్షించడంపై సమాజంలోని ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని లోక్ అదాలత్ సభ్యులు,న్యాయవాదిఆడెపు వేణు కోరారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి.నీరజ ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి,కార్యదర్శి పిలక్ష్మణాచారి సమన్వయంతో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఆడెపు వేణు మాట్లాడుతూ..పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం కోసం లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం--2012 ను ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్,పాఠశాల కరెస్పాండెంట్ శ్రీనివాస్,న్యాయవాదులు కుంట శ్రీనివాస్,గుర్రంఆంజనేయులు,అరుణ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామాయపల్లి అండర్‌పాస్‌లో నీటి నిల్వ

**రాకపోకలకు ఇబ్బందులు**



**వాస్తవం : మనోహరాబాద్**

మనోహరాబాద్ మండలంలోని రామాయపల్లి వద్ద ఉన్న అండర్ పాస్‌లో భారీగా నీరు నిలిచిపోయింది. దీంతో అండర్‌పాస్ ద్వారా రాకపోకలు సాగించే స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మనోహరాబాద్--కొత్తపల్లి రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా 44వ జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మించారు. సమీప గ్రామాల ప్రజలు రాకపోకల కోసం అండర్‌పాస్‌ను వినియోగిస్తున్నారు. అయితే గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ప్రస్తుతం అండర్ పాస్‌లో నీరు నిలిచిపోవడంతో వాహనదారులు,పాదచారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు తెలిపారు. నీటిని తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పరిసర ప్రాంతాల ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# పనులు వేగవంతం చేయండి

### ఎ.ఈ ని కోరిన మాజీ కార్పొరేటర్ దేదీప్య విజయ్

**వాస్తవం : జూబ్లీహిల్స్**

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగల్ రావు నగర్ డివిజన్ జవహర్ నగర్ మసీదు గడ్డ రోడ్ పనులు మొదలు అయ్యి నెల రోజులు అయిన పని వేగవంతంగా జరగట్లేదు అని , స్థానికుల ఫిర్యాదు మేరకు శుక్రవారం జిహెచ్ఎంసి ఏ.ఈ. తో కలిసి సమస్య ఉన్న ప్రాంతాలలో తిరిగి,వారికి సమస్యను చూపించి వారితో మాట్లాడి పనులను వేగవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా దేదీప్య మాట్లాడుతూ ఎక్కడపడితే అక్కడ మట్టి కుప్పలతో అన్ని రహదారులను మూసేసారు, ఇది ప్రధాన రహదారి అవ్వటం తో స్థానికులు ఇళ్లల్లోకి వెళ్ళి రావటానికి,వాహనాలు తీసుకెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని స్థానికుల ఫిర్యాదుల మేరకు రోడ్ ను పరిశీలించి, జిహెచ్ఎంసి ఏ.ఈ .తో పాటు కాంట్రాక్టర్ తో మాట్లాడి రోడ్ పని నీ తొందరగా పూర్తి చేయవలసిందిగా కోరటం జరిగింది అని అన్నారు. సుమారు కోటి పది లక్షలతో 25.07.2025న శాంక్షన్ చేయించుకున్న రోడ్ పని నీ సంవత్సర కాలంగా మొదలు పెట్టకుండా ఉంటే మేము అధికారుల చుట్టూ తిరిగామని తెలిపారు. అలా అధికారుల వద్దకు వెళ్లిన తర్వాత పనులు మొదలుపెట్టారు అని, ఈ విషయమై జిహెచ్ఎంసి ఎ.ఈ నీ సమస్య ఉన్న ప్రాంతంలో కలిసి పనులను వేగవంతంగా చేయాలని కోరామని తెలిపారు.



### మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని

# మరో ఐదుగురు సభ్యులతో కలిపి విస్తరణ

**మేడిపల్లి : వాస్తవం**

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని నియమించిన జిల్లా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్‌కి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం కి మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఉపాధ్యక్షులుయాసారం మహేష్,పాషం రాజు,చెరుకు మహేష్ గౌడ్, యాసారం నాగేష్, కాటపాక కుమార్,ప్రధాన కార్యదర్శులు బోడిగే కృష్ణ గౌడ్, ముదిగొండ రమేష్,సుభాష్ నాయక్, సుదర్శన్ రెడ్డి, సుక్క జయేందర్,దేశగోని శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శులు రమణ రెడ్డి,సింగం లక్ష్మణ్,కోడూరు రాజ్ కుమార్ రెడ్డి, బోల్గురి నాగరాజు,అడాల అమర్నాథ్,అధికార ప్రతినిధి కె. వెంకటేష్ గౌడ్, కోశాధికారి దుబ్బాక శ్రావణ్ గౌడ్,కార్యవర్గ సభ్యులు దేవ్‌సింగ్ నాయక్,మహేశ్వరప్ప,విట్టల్,శ్రీనివాస్ కుమార్ కె, సతీష్, ఎస్. సుధాకర్లకు తుంగతుర్తి రవి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని తుంగతుర్తి రవి పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ,కాంగ్రెస్ పార్టీ విధానాలు మరియు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.నూతన కార్యవర్గం సమిష్టి కృషితో మేడిపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ, నూతన బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరికీ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**వాస్తవం : వేములవాడ**

ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి న్యాత నవీన్ ఆధ్వర్యంలో నంది కమాన్,కోరుట్ల బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా న్యాత ఆది శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.యువతకు పెద్దపీట వేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తున్న ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తామని న్యాత నవీన్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతను పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేస్తూ నిరంతరం ప్రజా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికారపు రాకేష్, మాజీ కౌన్సిలర్ ఇప్పపల అజయ్, నాగుల విష్ణు, పెంట స్వరణ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీలు, సందెల శేష్ కుమార్,నక్క నవీన్,అర్బన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొమ్మ తిరుపతి,చందుర్తి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆదిత్య రెడ్డి, నాయకులు అబ్బసాన్ని దినేష్ గౌడ్,షేక్ ఇర్ఫాన్,అక్కి సునీల్,రజనీకాంత్,నరేష్, వినయ్,ఉదయ్,బడుగు శశి,మల్లారం రాజేందర్,ప్రకాష్, రోహిత్,వంశీ రెడ్డి,తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### పన్నూర్ అభివృద్ధిపై

# కలెక్టర్‌కు వినతిపత్రం

**సర్పంచ్ చిందం మహేష్**



**వాస్తవం : రామగిరి**

శుక్రవారం రామగిరి మండల పరిధిలోని పన్నూర్ గ్రామ పంచాయతీ వకీల్‌పల్లి ప్లాట్‌లో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం జరిగింది.మండల ప్రత్యేకాధికారి,డీసీఎస్ఓ కె.శ్రీనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శైలజా రాణి,పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావు కలెక్టర్‌కు ప్రకృతి సిద్ధమైన పూలమొక్కను అందించి స్వాగతం పలికారు.ఈ సమావేశంలో పన్నూర్ గ్రామ అభివృద్ధి గురించి కలెక్టర్ తో సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడారు. గ్రామంలోని మౌలిక వసతులు,చేపట్టాల్సిన పనుల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం పన్నూర్ గ్రామాభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించగా,పలు స్థానిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ చిందం మహేష్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

### గ్రామానికి గుండెకాయ లాంటి

# ముద్దసాని ఆర్థిక సహాయం



**వలిగొండ : వాస్తవం**

మొగిలిపాక గ్రామానికి చెందిన గంగాధారి అంజమ్మ . నర్సయ్య అనారోగ్యనికి గురైన విషయం తెలుసుకొని హాస్పిటల్ ఖర్చుల కోసం 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జడిగేబుచ్చయ్య,గ్రామశాఖ అధ్యక్షుడు బీమనబోయిన బిక్షపతి,ఉప సర్పంచ్ షేక్ సైదులు,వార్డు సభ్యులు పబ్బు వెంకటేష్, మచ్చ సునీత స్వామి,మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య, మాజీ ఉప సర్పంచ్ బీమనబోయిన నర్సింహ,మాజీ పాల సంఘం చైర్మన్ పబ్బు సత్తయ్య, మద్ది పాండు రంగ రెడ్డి మాజీ వార్డు సభ్యులుజడిగేసత్యరాములు, ముద్దసాని శేఖర్ రెడ్డి బిఅర్ఎస్ పార్టీ నాయకులు జడిగే గోపాల్,ఉక్కుర్తి బిక్షపతి,షేక్ మౌలానా,జక్క శ్రీనివాస్ రెడ్డి,జమచ్చ నవీన్,పబ్బు మల్లేష్, కొండమీదీ సురేందర్, అజిత్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే దానంపై అనర్హత వేటు

## పార్టీ ఫిరాయింపుల కేసులో హైకోర్టు తీర్పు

**హైదరాబాద్:** తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. పార్టీ ఫిరాయింపుల కేసులో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేసింది. 2024 ఏప్రిల్ 23 నుంచి అనర్హుడిగా ప్రకటించింది. 2024లో దానం కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేశారు. కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేయడాన్ని పరిగణలోకి తీసుకుని, హైకోర్టు స్పీకర్ తీర్పును కొట్టివేసింది. కాగా, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేసేందుకు స్పీకర్ నిరాకరించడాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికైన దానం ఆ పార్టీకి రాజీనామా చేయకుండానే కాంగ్రెస్‌లో చేరారని, అంతేకాకుండా కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ లోక్‌సభ స్థానానికి పోటీ చేశారని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు గండ్ర మోహన్‌రావు, వివేక్‌రెడ్డి హైకోర్టుకు తెలియజేస్తూ.. పార్టీ ఫిరాయింపులకు ఇంతకంటే వేరే ఆధారాలు అవసరం లేదని అతడిపై వేటు వేయాలని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకుంటామని, ఒక గంట సమయం ఇవ్వాలని ఆలోపు ఈ తీర్పు సస్పెండ్ చేయాలని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు కోరగా వారి అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. సుప్రీంకోర్టుకు వెళ్లినా ఉపశమనం దొరికే అవకాశం లేదని, ఉప ఎన్నిక తప్పదని బీఆర్ఎస్ తరఫు న్యాయవాదులు చెబుతున్నారు.

## సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదు

**ఖైరతాబాద్ ఉపఎన్నికలో పోటీకి సిద్ధం దానం నాగేందర్**

తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించడాన్ని స్వాగతిస్తున్నానని దానం నాగేందర్ స్పష్టం చేశారు. తనపై అనర్హత వేటు వేయడంపై శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన స్పందించారు. ఈ తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదని అన్నారు. ఖైరతాబాద్ ఉపఎన్నికలో పోటీకి తాను సిద్ధమని కుండ బద్దలు కొట్టారు. ఎన్నికలు తనకు కొత్త కాదని తెలిపారు. ఉప ఎన్నిక ఎప్పుడొచ్చినా తాను రెడీ అని పేర్కొన్నారు. ఇక్కడి వరకు యుద్ధం చేసే వచ్చానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో పోరాడతా.. మళ్లీ తాను గెలుస్తానని దానం నాగేందర్ విశ్వాసం వ్యక్తం చేశారు. గత అసెంబ్లీలో ఎన్నికల్లో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా దానం నాగేందర్ విజయం సాధించారు. అనంతరం కాంగ్రెస్ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో ఆ పార్టీలో చేరారు. దాంతో దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వేర్వేరుగా తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం విచారించిన కోర్టు.. దానంపై అనర్హత వేటు వేసింది. దానంపై వేటు వేయడాన్ని బీఆర్ఎస్, బీజేపీ నేతలు స్వాగతిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మళ్లీ సత్తా చాటుతామని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు రానున్న ఉప ఎన్నికల్లో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ పార్టీ నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

### హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర మంత్రి, బీజేపీ నేత జి. కిషన్‌రెడ్డి స్వాగతించారు. ఈ తీర్పు కాంగ్రెస్‌కు గుణపాఠం, చెంపపెట్టు వంటిదని ఆయన వ్యాఖ్యానించారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా మరో పార్టీలో చేరడం ప్రజాభీష్టానికి వ్యతిరేకమని కిషన్‌రెడ్డి అన్నారు. దానం నాగేందర్ కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండానే పార్టీ మారారని పేర్కొన్నారు. ప్రజల తీర్పుతో ఒక పార్టీ తరఫున గెలిచిన తర్వాత.. మరో పార్టీలో చేరే విషయంలో ప్రజల అభిప్రాయాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందని కిషన్‌రెడ్డి అన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలన చేసుకుని ప్రజాకోర్టులో సమాధానం చెప్పాలని సూచించారు. ఈ క్రమంలోనే హైకోర్టు తీర్పుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. దానం నాగేందర్‌పై అనర్హత వేటు ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు. ఇకనైనా స్పీకర్ పార్టీలకతీతంగా వ్యవహరించాలని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసం మొత్తం వ్యవస్థలను ధ్వంసం చేయడానికి కాంగ్రెస్ వెనుకాడలేదన్నారు. హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు అని పేర్కొన్నారు.

### మిగిలిన వారికి ఇదే గతి : కేటీఆర్ ట్వీట్

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీపై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై హైకోర్టు సంచలన తీర్పు నిచ్చింది. శుక్రవారం ఫిరాయింపు చట్టం ప్రకారం హైకోర్టు దానం నాగేందర్‌పై ఎమ్మెల్యేగా అనర్హుడంటూ వేటు వేసింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైకోర్టు తీర్పుపై స్పందించారు. మిగిలిన ఫిరాయింపుదారులకు ఇదే గతి పడుతుందని జోస్యం చెప్పారు. సత్యమేవ జయతే నంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేసేందుకు స్పీకర్ నిరాకరించడాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికైన దానం ఆ పార్టీకి రాజీనామా చేయకుండానే కాంగ్రెస్‌లో చేరారని, అంతేకాకుండా కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ లోక్‌సభ స్థానానికి పోటీ చేశారని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు గండ్ర మోహన్‌రావు, వివేక్‌రెడ్డి హైకోర్టుకు తెలియజేస్తూ.. పార్టీ ఫిరాయింపులకు ఇంతకంటే వేరే ఆధారాలు అవసరం లేదని అతడిపై వేటు వేయాలని స్పష్టం చేసిన విషయం తెలిసిందే.



## ఉపఎన్నిక తప్పదా?

**దానంపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆరు నెలల్లో పోరు**
**ఈ తరహా అనర్హత వేటు తెలుగు రాష్ట్రాల్లోనే తొలిసారి**
**తర్వాతి వంతు మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేలదేనా?**

**హైదరాబాద్ :** రాష్ట్రంలో మరో అసెంబ్లీ నియోజకవర్గానికి ఉపఎన్నిక ఖాయమైంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను హైకోర్టు అనర్హుడిగా ప్రకటించడంతో ఆ స్థానం ఖాళీ అయింది. ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్టు హైకోర్టు కేంద్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర శాసనసభ కార్యదర్శికి కూడా సమాచారం ఇచ్చిన నేపథ్యంలో ఉపఎన్నిక అనివార్యమైంది. ఉభయ రాష్ట్రాల చరిత్రలో ఈ విధంగా అనర్హత వేటు పడ్డ తొలి ఎమ్మెల్యేగా దానం నాగేందర్ నిలిచారు. కులం తప్పుగా పేర్కొన్నారని, విప్ ఉల్లంఘించారని వంటి కారణాలతో గతంలో కొందరిపై అనర్హత వేటు పడినప్పటికీ పార్టీ మారిన కారణంగా అనర్హతకు గురైంది మాత్రం దానం నాగేందరే కావడం గమనార్హం. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు, న్యాయస్థానాలకు దానం నాగేందర్ కేసు



ఒక మార్గదర్శకంగా నిలవనున్నది. గడిచిన మూడేండ్లలో రాష్ట్రంలో రెండు శాసనసభ స్థానాలకు ఎన్నికలు జరుగగా ఇప్పుడు మూడో స్థానానికి ఉపఎన్నిక జరుగ నున్నది. గతంలో తెలంగాణ ఉద్యమం సమయం లో ప్రత్యేక సందర్భాల్లో తప్ప ఎన్నడూ ఇంత తక్కువ వ్యవ ధిలో మూడు అసెంబ్లీ స్థానాలకు ఈ తరహాలో ఎన్నికలు జరుగలేదు. హైకోర్టు తీర్పు ఎన్నికల సంఘానికి చేరిన తరువాత ఖైరతాబాద్ శాసనసభ స్థానానికి ఉప ఎన్నిక తేదీపై నిర్ణయం తీసుకుంటారు. అక్టోబర్ ఆరో తేదీన తమిళనాడు, బెంగాల్, పుదుచ్చేరి, అస్సాంలలో ఖాళీ అయిన పలు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఆ తరువాత ఐదు రాష్ట్రాలు.. పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, గోవా, ఉత్తరాఖండ్, మణిపూర్ రాష్ట్ర శాసనసభల ఎన్నికలు 2027 ఫిబ్రవరిలోపు జరుగనున్నాయి. ఖైరతాబాద్ శాసనసభ ఉప ఎన్నిక కూడా వాటితో పాటే నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది.

# గణనాథుడి సేవలో మహా అన్నదానం

**శక్తి సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం**

**వాస్తవం : పటాన్చెరు**

మల్లికార్జున నగర్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శక్తి సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదో రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదానానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి గణనాథుడిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమానికి హాజరైన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్, భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డిలను శక్తి సేన యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణపతి నవరాత్రి ఉత్సవాలను




భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. కాలనీవాసుల సహకారంతో యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# బాల్ ఠాక్రేలా వ్యవహరిస్తా

**రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తా**
**అధికారంలోకి వస్తే రతనాల సీమ చేస్తాం : విజయసాయి**

**అనంతపుర :** బాల్ ఠాక్రేలా వ్యవహరించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి తెలిపారు. తాను సీఎం రేసులో ఉండనని చెప్పారు. శుక్రవారం ఆయన అనంతపురంలో విలేకరులతో మాట్లాడారు. తాము పెట్టబోయే పార్టీ రాయలసీమ ఒరిజినల్ రెడ్ల పౌరుషాన్ని కాపాడుతుందని అన్నారు. తమ పార్టీ అన్ని కులాలు, మతాలను గౌరవిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని కులాల కార్పొరేషన్లను ఏర్పాటు చేశారని, అయితే కూటమి ప్రభుత్వంలో రెడ్డి కార్పొరేషన్ పదవులను భర్తీ చేయ లేదని పేర్కొన్నారు. వాటిని కూడా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రం విడిపోయాక 12ఏళ్ల పాటు అధికారంలో ఉన్న రెండు కుటుంబాలు రాయల సీమకు ఏం చేశాయని విజయసాయి ప్రశ్నించారు. 2014 నుంచి మూడుసార్లు ఎన్నికలు జరిగితే చంద్రబాబు, జగన్ ముఖ్యమంత్రులు అయ్యారని, వారిద్దరూ రాయలసీమకు చెందినవారేనని చెప్పారు. ఈ ఇద్దరు సీఎంల పాలనలో కొత్తగా ఎన్ని సాగునీటి ప్రాజెక్టులు వచ్చాయి, రాయలసీమ కేంద్రంగా ఏదైనా అభివృద్ధి జరిగిందా అని ఆయన ప్రశ్నించారు. సీమపై ఆ రెండు కుటుంబాలకు ప్రేమ లేదని విమర్శించారు. ఆ ఇద్దరి కోసం ఉద్యమాలు చేస్తాం, రక్తం ధారపోస్తా మని చెప్పేవాళ్లు ఉన్నారని, వ్యక్తి ఆరాధన కాకుండా సీమ అభివృద్ధి కోసం రక్తం చిందించాలని యువతను కోరారు. శ్రీబాగ్ ఒడంబడిక ఏమైందని ప్రశ్నించారు. కృష్ణా, తుంగభద్ర, పెన్నా జలాలను ఉపయోగించి సీమను ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారని, నీటి ప్రాజెక్టులు ఎందుకు నిర్మించలేక పోయారని ప్రశ్నించారు. ఈ ప్రాంతం నుంచి సీఎంలుగా పనిచేసిన వారి కుటుంబాలు బాగుపడ్డాయా..? లేక సీమ ప్రజలు బాగు పడ్డారా..? అని ఆయన నిలదీశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే సీమకు సాగునీటి ప్రాజెక్టులు తీసుకొస్తామని, కడుపు మండిన సీమ యువతతో కలిసి పనిచేసి, రతనాల సీమగా మరుస్తామని విజయసాయి హామీ ఇచ్చారు. కడప లో ఉక్కు పరిశ్రమ ను ఏర్పాటు డిమాండ్‌ను పరిశీలిస్తామని చెప్పారు. 2029 ఎన్నికల్లో టీడీపీకి ఓటేస్తే లోకేశ్ సీఎం అవుతారని, వైసీపీకి ఓటేస్తే జగన్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. తాము పెట్టబోయే పార్టీకి ఓటేస్తే కడుపు మండిన యువతలో, దేశభక్తి కలిగి, ఏ కులమైనా, మతమైనా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, రెడ్లు, కమ్మ, క్షత్రియ, కాపు, బ్రాహ్మణ ఎవరైనా ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. రాజ్యాంగంలోని 15, 19 అధికరణల్లో పొందుపరిచిన విధంగా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఉచిత విద్య అందిస్తామని పేర్కొన్నారు. గంజాయిని నియంత్రిస్తామని, ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. తాను కులాలకు, మతాలకు వ్యతిరేకిని కాదని, మతమార్పిడికి వ్యతిరేకమని తెలిపారు. తమ పార్టీలో యువతకు 66శాతం అవకాశం ఇస్తానని తమది అభ్యుదయ పార్టీ అని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం పనిచేద్దామని, అందరూ కలసి రావాలని విజయసాయి పిలుపునిచ్చారు.



# కోదాడలో మెగా జాబ్ మేళా

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**వాస్తవం: సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ కేంద్రంలోని సీసీ రెడ్డి కాన్వెంట్‌లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు సంబంధించిన ఏర్పాట్లనుశుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డితో కలిసి పరిశీలించారు.ముందుగా కలెక్టర్ సంబంధిత స్టాల్స్ ను పరిశీలించి,జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, అవసరమైతే రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఎక్కువగా ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ, హుజుర్నగర్ ఆర్డిఓలు సూర్య నారాయణ, శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓసిపి,5లో నూతన యంత్రాల ప్రారంభం

**వాస్తవం : రామగుండం**

సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె ఓసిపి 5 లో శుక్రవారం 6.4 క్యూబిక్ మీటర్ లోడర్ మరియు 1 క్యూబిక్ మీటర్ షవల్ యంత్రాలను ఘనంగా ప్రారంభించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటి యుసి) ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు బోగ సతీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి రామగుండం రీజియన్ ఏజిఎం రమేష్, ఓసిపి 5 ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్, గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి, మడ్డి ఎల్లా గౌడ్ పాల్గొని ప్రాజెక్టులో యాజమాన్యం ఏర్పాటు చేసిన కొత్త యంత్రాలను ప్రారంభించారని, ఏఐటియుసి కృషి వల్ల యాజమాన్యం ఓసిపి 5 లో కొత్త యంత్రాలు తెప్పించి ప్రారంభించినందుకు సింగరేణి యాజమాన్యానికి ఏఐటియుసి తరపున అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఓసిపి 5 ప్రాజెక్టు మేనేజర్ అనిల్ గబాలే, ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, సహాయ కార్యదర్శి మాదన మహేష్, ఏఐటి యుసి ప్రాజెక్టు కార్యదర్శి జి. ప్రభుదాస్, ప్రాజెక్టు ఇంజనీర్ శైలేంద్ర కుమార్, అలాగే ఓసిపి-5 కి చెందిన అధికారులు, యూనియన్ నాయకులు,కార్మికులు , ఉద్యోగులు పాల్గొన్నారు.



# గణపతి నిమజ్జనానికి పటిష్ట భద్రత





**కల్కి చెరువుతో పాటు**

**రూట్ మ్యాప్ పరిశీలించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలి**

**పోలీసులకు ప్రజలు సహకరించాలి**

**వాస్తవం : కామారెడ్డి**

బాన్సువాడ: గణపతి నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. నిమజ్జనం జరిగే కల్కి చెరువును జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నిమజ్జన ఊరేగింపు జరిగే రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమం మొత్తం సీసీ కెమెరాల నిఘాలో కొనసాగుతుందని ఎస్పీ తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసులకు సహకరించి నిబంధనలు పాటించాలని సూచించారు. ఊరేగింపుల్లో డీజేలకు బదులుగా బాజా భజంత్రీలతో ముందుకు సాగాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలని కోరారు. అనంతరం బాన్సువాడ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాసుల బాలరాజ్, ఎర్రవల కృష్ణ రెడ్డి, నాగులాగామ వెంకన్న,డీఎస్పీ విట్టల్ రెడ్డి, టౌన్ సీఐ శ్రీధర్, రూరల్ సీఐ తిరుపతయ్య, ఎస్ఐలు మోహన్ రెడ్డి, రాజు, ఆంజనేయులు, మోహన్ రెడ్డి, రాములు, పోలీసులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోవిందరాజుల స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజుల స్వామిని శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తన జన్మదిన సందర్భంగా దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆది శ్రీనివాస్ కు ఘనస్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## డీజే నిర్వాహకుల ముందస్తు బైండోవర్

**మద్దూరు ఎస్ఐ ఆసిఫ్**



**వాస్తవం : మద్దూరు**

రానున్న గణేష్ నిమజ్జన ఊరేగింపుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు మద్దూరు ఎస్ఐ ఆసిఫ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దూరు, దూల్మిట్ట మండలాలకు చెందిన డీజే నిర్వాహణ దారులను సంబంధిత తహసీల్దార్ల ఎదుట హాజరుపరచి బైండోవర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నిమజ్జన ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# బ్లాస్టింగ్‌తో ఛిద్రమవుతున్న కాసిపేట బతుకులు

**కేకే ఓసిలో పరిధిని మించి**

**బ్లాస్టింగ్ చేస్తున్నారు అంటున్న ప్రజలు.**

**బ్లాస్టింగ్ ధాటికి కూలుతున్న ఇంటి గోడలు**

**బ్లాస్టింగ్ వలన ఏర్పడిన దుమ్ముతో శ్వాస కోశ వ్యాధులు**

**బారిన పడుతున్నామని ప్రజల ఆందోళన.**

**బ్లాస్టింగ్ తర్వాత వచ్చే భయంకరమైన వాసన తమ**

**బ్రతుకుల్ని చిదిమేస్తుందని భయపడుతున్న**

**చుట్టుప్రక్కల జనాలు.**

**ఓపెన్ కాస్ట్ లో భారీ పేలుడు దాటికి**

**టీవీ ఎగిరిపడి ధ్వంసం**





**వాస్తవం : కాసిపేట**

కళ్యాణి కానీ ఓపెన్ కాస్ట్ లో బుధవారం రోజున జరిగిన భారీ బ్లాస్టింగ్ తీవ్రత వలన కాసిపేట మండలంలోని సోమగూడెం( కె) ట్యాంక్ బస్తీలో నివసిస్తున్నటువంటి కున్సోత్ రవి ఇంటి గోడలు కంపించి గోడకు ఉన్నటువంటి టీవీ ఒక్కసారిగా ఎగిరి కింద పడి ధ్వంసం అయింది. కంపించిన భూమి తీవ్రతకు భయపడిన కేకే ఓ సి చుట్టు ప్రక్కల ప్రజలు భయాందోళనలతో ఇండ్లలో నుంచి బయటికి పరుగులు తీశారు. ఈ విషయాన్ని ప్రజలందరూ సింగరేణి ఓపెన్ కాస్ట్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగా వారు కున్సోత్ రవి ఇంటికి వచ్చి జరిగిన నష్టాన్ని పరిశీలించి జరిగిన నష్టానికి తామే బాధ్యత వహిస్తామని హామీ ఇచ్చారు. అయితే ప్రజలు మాత్రం ఇప్పుడు కేవలం టీవీ ఏ పగిలిపోయింది మీరు పేల్చే భారీ పేలుళ్ల వలన తర్వాత రోజులలో మేము ఇంట్లో ఉన్నప్పుడు ఇల్లు కూలి మా మీద పడి ప్రాణ నష్టం జరిగితే మా పరిస్థితి ఏంటి అని నిలదీశారు. బ్లాస్టింగ్ వలన ఏర్పడిన దుమ్ముతో మేము శ్వాసకోశవాదులకు గురి అవుతున్నామని అదేవిధంగా బ్లాస్టింగ్ వలన వచ్చిన భయంకరమైన వాసన గాలిలో కలిసి సరిగ్గా మేము ఊపిరి కూడా తీసుకోలేక పోతున్నామని ఇకనైనా పరిధిని మించిన ఈ భారీ పేలుళ్లని ఆపి మాకు రక్షణ కల్పించాలని కోరుతున్నామన్నారు. లేనియెడల మానవ హక్కు సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు.

## గ్రామంలో విద్యుత్ సౌకర్యం కల్పించండి

**గ్రామ సర్పంచ్ సొప్పరి పుష్ప తనేష్**



**వాస్తవం : జగదేవపూర్ :** జగదేవ పూర్ మండలం పరిధిలోని కొండాపూర్ గ్రామం గ్రామంలో ఎన్నో సంవత్సరాల నుంచి వీధి దీపాలు లేక గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న సందర్భంగా శుక్రవారం స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ సొప్పరి పుష్ప తానేష్ గజ్వేల్ లోని విద్యుత్ అధికారి డి ఈ ఏ డి ఈ గారిని వారి చాంబర్లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సొప్పరి పుష్ప తానేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు అధికారులకు విన్న మించిన పట్టించుకున్న పాపాన పోలేదని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్నటువంటి వోల్టేజ్ కి సంబంధించిన 15 కెవి నుండి 25 డి టి ఆర్ అందించాలని కోరారు, గ్రామ ప్రజలు సరైన విద్యుత్ లేక ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు,గ్రామ ప్రజలకు ఇబ్బంది కాకుండా వెంటనే విద్యుత్తు సౌకర్యం కల్పించాలని కోరారు. "గజ్వేల్ డి ఈ వెంటనే స్పందించి కావలసిన విద్యుత్తు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.